వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 06 ఆగస్టు 2022

కుందూలో పెరుగుతున్న నీటి మట్టం

దువ్వూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:

కర్నూలు జిల్లాలో కుందూ పరివాహక ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో కుందూలో నీటి ప్రవాహం పెరిగింది. 2 రోజుల క్రితం అంతంత మాత్రం ఉన్న ప్రవాహం కుందూలో శుక్రవారం రాజోలి వద్ద 14వేల క్యూసెక్కుల నీటితో ప్రవహిస్తున్నట్లు కేసీ కెనాల్ ఎడమడక ఏఈ జమాల్‌వలీ తెలిపారు. ఉదయం 12వేలు ఉండగా సాయంత్రానికి 14వేలకు చేరినట్లు తెలిపారు. అలాగే కేసీ కాలువ మైదుకూరు కాలువకు ఈనెల 12వ తేదీన నీరు విడుదల చేసే అవకాశం ఉందని కేసీ కాలువ అధికారులు తెలిపారు. ఇప్పటికే చాపాడు కాలువకు నీటిని వదిలామని, ఈనెల 12వ తేదీన మైదుకూరు కాలువకు నీటిని విడుదల చేసేందుకు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

వెల్లాలలో వైభవంగా సామూహిక వరలక్ష్మీవ్రతం

రాజుపాళెం, ఆగష్టు5, ప్రభాతవార్త.

మండల పరిధిలోని ప్రసిద్ధపుణ్యక్షేత్రం వెల్లాల ఆలయ ధర్మకర్తలమండలి చేర్మేన్ కానాల విజయలక్ష్మీ ఆధ్వ ర్యంలో హిందూధర్మపరిరక్షణ ట్రస్టు ఆదేశంతో శ్రీసంజీవ రాయస్వామి కళ్యాణమండపంనందు శుక్రవారం సామూహి క వరలక్ష్మీవ్రతంను వేదపండితులు వైభవంగా నిర్వహిం చారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని వత్రంను తిలకించారు. పండితులు వ్రతమహత్యంను విరిస్తూ సాం ప్రదాయ బద్దంగా వరలక్ష్మీదేవి అమ్మవారికి చేయుపూజావిదానంను వివరిస్తూ జరిపిన పూజ ఎంతగానో అలరించింది, హాజరైన మహిళలకు తీర్థ ప్రసాదాలు, పసుసు, కుంకుమ, గాజులు, రవికలు అందజేశారు. ఈ కార్యక్రమంను వైసిపి నాయకులు బలరామిరెడ్డి పర్యవేక్షణలో అన్నదాన కార్యక్రమం ఎర్పాటు చేశారు. వరలక్ష్మీవ్రతం సందర్భంగా శ్రీసంజీవరాయస్వామి, శ్రీచేన్నకేశవస్వామి, శ్రీభీమలింగేశ్వరస్వామి, శ్రీపార్వతీ దేవి అమ్మవారులు భక్తులకు ప్రత్యేక అలంకరణలతో దర్శనం ఇచ్చారు. విశేషంగా హాజరైన భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అక్రమాలు నిగ్గుతేల్చేందుకా? అధనపు నిధులు రాబట్టేందుకా?

ఎసిబి అధికారులు 30 గంటల పాటు సుధీర్ఘ సోదాలు - 21 భవనాల కొలతలు తనిఖీ

రహస్యంగా మరికొన్ని భవనాల ప్లాన్‌లు పరిశీలన

నిబంధనలు పాటించని యజమానులకు నోటీసులు ఇచ్చామన్న టౌన్‌ప్లానింగ్ అధికారులు

రాజంపేట అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

మున్సిపాలిటిలకు పన్నుల రాబడి తర్వాత ఆదాయం లభించే టౌన్‌ప్లానింగ్ విభాగంలో ప్రభుత్వానికి ఆదాయం తగ్గిందా? అందుకు ఆ విభాగంలో అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారా? నిబంధనలు అతిక్రమించి యజమానులు భవన నిర్మాణాలు చేపడుతున్నారా? నిబంధనల మేరకు ప్రభుత్వ ఖజానాకు సొమ్ము వెళ్లడంలేదా? అసలు అక్రమాలు నిగ్గు తేల్చేందుకు వచ్చారా? లేక భవన యజమానుల నుంచి ఖజానాకు సొమ్ము రాబట్టేందుకు వచ్చారా? అన్నది అంతుబట్టడంలేదు. 30 గంటల పాటు సుధీర్ఘంగా అవినీతి నిరోధక శాఖ అధికారులు రాజంపేట మున్సిపాలిటిలో సోదాలు నిర్వహించారు. గురువారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైన సోదాలు శుక్రవారం రాత్రి 7 గంటల వరకు నిరాఘాటంగా సాగాయి. 24 గంటల పాటు రికార్డులను లోతుగా పరిశీలించారు. 2020-21, 2021-22 సంవత్సరాల్లో ప్లాన్ అప్రూవల్‌ను పరిశీలించినట్లు సమాచారం. అనంతరం అనధికార సొమ్ముపై చిట్టాలు తనిఖీ చేశారు. శుక్రవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పలు భవనాల ప్లాన్‌లను తీసుకొని స్వయంగా ఎసిబి అధికారులే క్షేత్రస్థాయికి వెళ్లారు. 21 భవనాలను తనిఖీ చేసినట్లు తెలిసింది. 21 భవనాల కొలతలను తీసుకొన్నారు. ఈ కొలతలను ప్లాన్ అప్రూవల్ ప్రకారం ఉన్నాయా?

రాజంపేట మున్సిపల్ కార్యాలయంలో రెండో రోజు రికార్డులు పరిశీలిస్తున్న అనిశా అధికారులు

లేక మార్పులు జరిగాయా? నిబంధనలు కాదని కట్టడాలు నిర్మించారా? అన్న కోణంలో పరిశీలన జరిగినట్లు తెలుస్తోంది. అలాగే వారం రోజుల క్రితం ఎసిబి అధికారులు తమకు అందిన ఫిర్యాదు మేరకు 7 చోట్ల భవనాలను పరిశీలించి వెళ్లినట్లు సమాచారం. ఆ భవనాలను తాజాగా కూడ పరిశీలించినట్లు తెలిసింది. కొన్ని భవనాల ప్లాన్‌లలో క్షేత్రస్థాయిలో డివియేషన్‌లు ఉన్నట్లు గుర్తించారు. అందుకు టౌన్‌ప్లానింగ్ ఇన్‌ఛార్జిని ప్రశ్నించారు. ప్లాన్‌ను అతిక్రమించిన యజమానులకు నోటీసులు పంపిన విషయాన్ని ఎసిబి అధికారులకు చెప్పినట్లు తెలిసింది. ఈ మేరకు నోటీసు పత్రాలను చూపినట్లు సమాచారం. అయితే గత రెండేళ్లలో టౌన్‌ప్లానింగ్‌లో పెద్దఎత్తున అవినీతి అక్రమాలు జరిగినట్లు ఎసిబి అధికారులకు ఫిర్యాదులు అందాయన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కోవిడ్ సమయంలో పెద్దఎత్తున ప్లాన్‌ల ఆమోదానికి ముడుపులు స్వీకరించినట్లు తెలుస్తోంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ప్లాన్ అప్రూవల్ కోసం ఎసిబి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు మున్సిపల్ అధికారులకు ముడుపులు ఇచ్చారా అన్న కోణంలో కూడ ఆరా తీసినట్లు తెలిసింది. కొందరు ప్లానర్ల ద్వారా కూడ ముడుపులు ఇచ్చినట్లు చెప్పారన్న ప్రచారం జరుగుతోంది. ఎది ఏమైనా ఎసిబి అధికారుల సోదాలతో మున్సిపల్ కార్యాలయంలో అలజడి రేగింది. కేవలం టౌనుప్లానింగ్ విభాగంపైనే దాడులు జరిగినా మిగతా విభాగాల సిబ్బంది కూడ వణికిపోయేలా చేసింది. ఎసిబి అధికారులు అధికారికంగా సోదాలపై నేడు ప్రకటన జారీ చేస్తారా? లేక ప్రభుత్వానికి నివేదిక పంపుతారా అన్నది నేడు స్పష్టం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా 6 మున్సిపాలిటిల్లో ఎసిబి అధికారుల దాడుల అనంతరం నివేదికలను ప్రభుత్వం ఉన్నతస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి తదుపరి చర్యలకు ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు ఉన్నతస్థాయి వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

అమృత్ సరోపర్ పథకం గ్రామాలకు వరం

చెరువుల పునరుద్ధరణ పనులను పరిశీలించిన కలెక్టర్

రామాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త :

చెరువుల పునరుద్ధరణకు చేపట్టిన అమృత్ సరోవర్ పథకం గ్రామాలకు వరం లాంటిదని కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. శుక్రవారం రామాపురం మండలం, సుద్దమల్ల పం చాయతీ ఓబుల్ రెడ్డి కుంటలో అమృత్ సరోవర్ పథకం కిం ద చేపడుతున్న కుంట అభివృద్ధి, సుందరీ కరణ పనులను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓబుల్ రెడ్డి కుంట ఎన్ని ఎకరాలు, నీటి నిల్వ ఎంత తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకొని కుంటలో పను లు చేస్తున్న ఉపాధి కూలీలతో పనిచేసిన వేతనాలు త్వరగా వస్తున్నాయి లేదా కుంటను అభివృద్ధి చేయడం వల్ల లాభం ఉందా లేదా వంటి వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమృతంతో నీటిని పోలుస్తూ వర్ష పు నీటిని ఒడిసి పట్టుకొని నిల్వ చేయటం అనేది ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. చెరువుల సుందరీకరణ, అభి వృద్ధి అడుగులు పడుతున్నాయన్నారు. అస్తవ్యస్తంగా, పిచ్చి మొక్కలతో రూపు కోల్పోయిన చెరువుల అభివృద్ధికి అమృత్ సరోవర్ పథకం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వీకారం చుట్టా యి అన్నారు. అందులో భాగంగా చెరువులో కట్ట ప్రాంతం చేరుకొని కట్టపటిష్టతను కలెక్టర్ పరిశీలించారు. చెరువులో పూడిక తీసి, కట్టలు పటిష్టం చేసి, నీటిని నిల్వ చేయడం వల్ల భూగర్భ జలమట్టం పెంచాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నా రు. తద్వారా పశువులకు త్రాగునీరు, ప్రజలకు త్రాగు, సాగుకు నీటి కొరత నివారించవచ్చున్నారు. ఈ కుంటలో ఆగస్టు 15న ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులను ఆహ్వానించి జాతీయ జెండా ఆవిష్కరించేందుకు, కుంట దగ్గర ఆ ఏర్పాటు పనులను ముమ్మరం చేయాలని డ్వామా పిడిను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అందులో భాగంగా ఓబుల్ రెడ్డి కుంట దగ్గర ఆగస్టు 15న జాతీయ జెండా ఎగరవేసేందుకు సిద్ధం చేసిన స్థూపమును పరిశీలించి జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అందులో భాగంగా ఓబుల్ రెడ్డి కుంట కట్ట ప్రాంతంలో జిల్లా కలెక్టర్ కొబ్బరి మొక్కను నాటి నీళ్ళు పోశారు.లి అనంతరం జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పండ్లతోటల పెంపకాన్ని ఆయన పరిశీలించారు శ్రీరాముల ని రైతు రెండు ఎకరాల 80 సెంట్లు వేసిన మామిడి మొక్కలను పరిశీలించారు మామిడి తోటలో అంతర పంట లో భాగంగా అలసంద నేరేడు మొక్కలు పెంచడం వల్ల అదికాదాయం వస్తుందని రైతు కలెక్టర్ తెలిపారు. రైతులందరూ ప్రకృతి సేద్యం పై చేసేలా పెద్ద ఎత్తున ప్రోత్సహించాలన్నారు ప్రభుత్వ మన్నించే రాయితీ పండు తోటలు పెంపకానికి మూడేళ్ల పాటు ఇచ్చే మెయింటెనెన్స్ చార్జీలను పొందాల లేదని రైతులని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి శివప్రసాద్, తహసీల్దార్ సత్యానందం, ఎపిడి వెంకటరమణారెడ్డి, ఏపిఓ సురేంద్ర రెడ్డి ఈసీ శ్రీకాంత్ రెడ్డి, టీఏలు ఎఫ్ఏ లు తదితరులు పాల్గొన్నారు.

మానవ వనరుల సద్వినియోగంతోనే దేశాభివృద్ధి సాధ్యం

బడుగు బలహీన వర్గాల అభివృద్ధిపై కలెక్టర్, ఏఎస్పీ డిఆర్వో సంచార కుల సంఘాల అభివృద్ధి, సంక్షేమ మండలి జాతీయ సభ్యులు తుర్కా నరసింహ

కడప, ఆగస్టు 4 ప్రభాతవార్త :

దేశం అంటే మట్టికాదు.. మనుషులు.. అన్న నిజాన్ని నొక్కి చెబుతూ.. సమాజంలో మానవ వనరులను సక్రమంగా సద్వినియో గించుకునేలా చర్యలు చేపడితేనే.. దేశ అభివృద్ధి సాధ్యం అవుతుం దని.. "విముక్త సంచార, సెమీ సంచార కుల సంఘాల అభివృద్ధి, సం క్షేమ మండలి" జాతీయ సభ్యులు (దక్షిణ రాష్ట్రాలు) తుర్కా నర సింహ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో.. జిల్లాలో "విముక్త సంచార, సెమీ సంచార కుల (ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గా లు) సంఘాలకు చెందిన ప్రజలకు సామాజిక న్యాయం, సాధికారిక - సమస్యల పరిష్కారం" అనే అంశంపై... సంబందిత జిల్లా అధికారుల తో విముక్త సంచార, సెమీ సంచార కుల సంఘాల అభివృద్ధి, సంక్షేమ మండలి" జాతీయ సభ్యులు (దక్షిణ రాష్ట్రాలు) తుర్కా నరసింహ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్సి కార్పొరేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి తుర్కా నరసింహ ముఖ్య అతిథిగా హాజరు కాగా.. గౌరవాధ్యక్షులుగా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు ఏఎస్పీ పూజిత, డిఆర్వో రామ్మోహన్, ఆర్డీవో ధర్మాచంద్రా రెడ్డి, ఎస్సి, ఎస్టీ కార్పొరేషన్ ఈడి డా. సి.హెచ్. వెంకట సుబ్బయ్య, డిఇఓ దేవరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా.. తుర్కా నరసింహ మాట్లాడుతూ.. దేశం అంటే మట్టికాదు.. దేశం అంటే మనుషులు అన్న నిజాన్ని గుర్తు చేశారు. సమాజంలో మానవ వనరులను సక్రమంగా సద్వినియోగం చేసుకుంటేనే దేశం సామా జికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం "జాతీయ విముక్త సంచార, సెమీ సంచార కుల సంఘాల అభివృద్ధి,

సంక్షేమ మండలి" ద్వారా ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గాల్లో ఇంకనూ వెనకబడిన కులాల సామాజిక ఆర్థిక అభివృద్ధికి, సాధికారత కోసం కృషి చేయడం జరుగుతోందన్నారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు జాతీయ వృద్ధి రేటును పెంచేలా ఉన్నాయన్నారు. విద్య, ఉపాధి, మానవ వనరుల అభివృద్ధిలో జిల్లా కలెక్టర్ ఆలోచనా విధానం మరింత ప్రోత్సాహకంగా ఉందని ప్రశంసించారు. ఈ సందర్భంగా జాతీయ సభ్యులు తుర్కా.. ఆంధ్ర రాష్ట్రంలో నవరత్నాల్లో భాగంగా అమలవుతున్న సంక్షేమ పథకాల ద్వారా.. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుండటం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఎస్సి, బీసీ, ఎస్టీ వర్గాలకు చెందిన పేదలు ఆర్థికంగా బలపడుతున్నారని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఎస్సి, ఎస్టీ, బీసీ వర్గాల ప్రజల సంక్షేమం కోసం.. కేంద్ర ప్రభుత్వం అమలు చేసున్న అన్ని పథకాలను.. జిల్లాలో పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా.. సంచార కులాల ప్రజలకు అన్ని రకాలుగా సంక్షేమ ఫలాలను అందజేస్తోందన్నారు. రాష్ట్రంలో వివిధ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వేర్వేరుగా బడ్జెట్ ను కూడా కేటాయించడం జరిగిందన్నారు. ఆయా కార్పొరేషన్లకు సంబంధించి ఛైర్మెన్, మెంబర్లను నియమించడంలోను.. రాజ్యాంగ రిజర్వేషన్ ప్రకారం సామాజిక, రాజకీయ న్యాయం చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సి, ఎస్టీ కార్పొరేషన్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.హెచ్.వెంకట సుబ్బయ్య, బీసీ వెల్ఫేర్ అధికారి బ్రహ్మం, ఎస్.ఎస్.ఏ. పివో ప్రభాకర్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ సంబందిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేగవంతంగా రైల్వే విద్యుధీకరణ పనులు

రెండు నెలల్లో నడవనున్న రైళ్ళు

కురబలకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త:

గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో పాకాల, ధర్మవరం రైల్వే మార్గంలో రైల్వేవిద్యుధీకరణ పనులు చురుకుగా సాగుతున్నాయి. ఈ మార్గంలో కరెంటుతో నడిచే రైళ్ళను ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.131కోట్ల వ్యయంతో 228కిలోమీటర్ల మేరకు విద్యుదీకరణ పనులు చేపట్టారు. దాదాపుగా ఈ పనులు తుదిదశకు చేరుకొన్నాయని రైల్వే అధికారులు పేర్కొన్నాయి. మరో వైపు ఇందులో కీలకమైన సబ్‌స్టేషన్ పరిధిలో ఈ మార్గంలో కురబలకోట, కాలసముద్రం రైల్వేస్టేషన్ల వద్ద సబ్‌స్టేషన్లు రూపుదిద్దుకొన్నాయి. డీజల్ రైల్ ఇంజన్ల స్థానంలో విద్యుత్ రైళ్ళు నడవనున్నాయి. ఇప్పటికే మొదటి విడత చేపట్టిన ఈ విద్యుదీకరణ పనులను రైల్వే సేఫ్టీ కమీషనర్ అభయకుమార్ పరిశీలించారు. డీజల్ ఇంజన్‌ల పొగ వల్ల కాలుష్యం నెలకునేది. విద్యుత్ రైళ్ళతో ఈసమస్య ఉండదు. ఇంధన దిగుమతులపై ఆధారపడడం తగ్గుతుంది. డీజల్‌తో పోల్చితే విద్యుత్ ఖర్చు తక్కువ అని అధికారులు తెలిపారు. ఇక్కడ జరుగుతున్న సింగల్‌లైన్ విద్యుతీగ పనులను

దాదాపుగా పూర్తి కావడంత మలి విడత ట్రైల్‌రన్ నిర్వహించనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రెండు నెలల్లో ఈ మార్గంలో విద్యుత్ రైళ్ళు నడపాలన్న లక్ష్యంతో అధికారులు పనులను తీవ్రంగా చేస్తున్నారు.

ఇద్దరు కరుడుగట్టిన అంతర్‌రాష్ట్ర స్మగ్లర్లపై పీడీ యాక్ట్

కడప క్రైం, ఆగస్టు 5, ప్రభాతవార్త:

ఇద్దరు కరుడు గట్టిన అంతర్ రాష్ట్ర స్మగ్లర్లపై పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. అన్నమయ్య జిల్లా రైల్వేకో డూరుకు చెందిన సి.వెంకటేష్, కడప జిల్లా బద్వేలు శ్రీకృష్ణదేవరాయ నగర్‌కు చెందిన కురాకు వెంకట సుబ్బయ్య అలియాస్ సుబ్బయ్య అనే ఇద్దరిపై పీడీ చట్టం కింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. వీరు ఇరువురు ఆరేడు సంవత్సరాలుగా ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడుతున్నారన్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు వెంకటేష్‌పై 17 కేసులు, వెంకట సుబ్బయ్య 5 కేసులు నమోదయ్యాయని ఏపీ, కర్ణాటక, తమిళ నాడకు చెందిన అనేక మంది అంతర్జాతీయ స్మగ్లర్లతో సంబంధాలున్నాయన్నారు. వీరు తమిళనాడు నుంచి కూలీలను రప్పించి వీరబల్లి, సుండుపల్లి, గువ్వలచెరువు అటవీ ప్రాంతాల్లో ఎర్రచందనం చెట్లను నరికించి దుంగలుగా మార్చి వాటిని తమిళనాడు, కర్ణాటకకు రవాణా చేస్తూ స్మగర్లకు అమ్మి డబ్బులు సంపాదిస్తున్నారన్నారు. వీరిరువురిపై పీడీ ప్రయోగించాలని కలెక్టరుకు నివేదిక పంపగా కలెక్టర్ విజయరామరాజు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎవరైనా ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. వీరిరువురిపై పీడీ యాక్ట్ నిర్బంధ ఉత్తర్వులు పొందేందుకు కృషి చేసిన సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

వెంకట సుబ్బయ్య, వెంకటేష్

వైసీపీ నవరత్నాలు ఒక బూటకం

మద్యపాన నిషేధం ఎక్కడ ? కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం ముద్ర

- బిజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర మోహన్

బద్వేలు, ఆగష్టు 05 ప్రభాతవార్త :

వైసీపీ అధికారంలోకి రాక ముందు నవరత్నాల పేరిట విడుదల చేసిన మేనిఫెస్టోలో అన్నీ బూటకపు పథకాలు తప్ప ఒక్కటైన సరైంది అమలు చేశారా అని బిజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర మోహన్ అన్నారు. బిజేపీ యువ సం ఘర్షణ యాత్రలో భాగంగా శుక్రవారం బిజేవైఎం రాష్ట్ర ఎగ్జి క్యూటివ్ మెంబర్ బొమ్మన విజయ్ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు నుండి చెన్నంపల్లె వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్ర మోహన్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం నవరత్నాల పథకాలను 98 శాతం అమలు చేశా మని చెప్పడం సిగ్గు చేటన్నారు. నవరత్నాలు ఒక బూటకం అని, ప్రజలను మభ్యపెట్టేందుకు చేసిన ప్రయత్నం అన్నా రు. నవరత్నాలలో మొదటిది మద్యపాన నిషేధం అని చెప్పి నేడు ఆ మద్యాన్ని వ్యాపారంగా మార్చుకొని ప్రభుత్వంలోని పెద్దలంతా కోట్లు గడిస్తున్నారన్నారు. ప్రభుత్వంలోని పెద్దలే

మాట్లాడుతున్న బిజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సురేంద్ర మోహన్.

మద్యాన్ని తయారుచేసి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడు తున్నారన్నారు. రైతు భరోసా పేరిట రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చారని, అయితే కేంద్ర ప్రభుత్వం 6500 రూపా యలు ప్రతి రైతుకు ఇస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం 7500 రూ పాయలు ఇచ్చి మొత్తం వైసీపీ ప్రభుత్వమే ఇస్తున్నదని చెప్పు కోవడం ఎంత వరకు సమంజసం అన్నారు. కేంద్రం ఇచ్చే డబ్బుతో రాష్ట్ర ప్రభుత్వం పబ్బం

రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

బి.కొత్తకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :

అనంతపురం-మదనపల్లి జాతీయ రహదారిలో ఎరమద్దూరివారిపల్లి వద్ద జరగిని రోడ్డు ప్రమాదంలో కదిరి మున్సిపాలిటీ వీవర్స్‌కాలనీకి చెందిన బావ, మరదళ్లు దుర్మరణం చెందారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి.. కదిరి మున్సిపాలిటీ పరిధిలోని వీవర్స్‌కాలనీకి చెందిన కుల్లాయప్ప(63), అతడి భార్య చెల్లెలైన మస్తాన్‌బీ ద్విచక్రవాహనంపై కదిరి నుండి కురబలకోటకు బంధువుల ఇంటికి బయలుదేరారు. బి.కొత్తకోట మండలం ఎర్రమద్దూరివారిపల్లి సమీపంలో జాతీయ రహదారిలో లారీని ఓవర్‌టేక్ చేయబోయారు. అదే సమయంలో మదనపల్లి నుండి కదిరి వెళ్తున్న ఆర్టీసీ బస్సు వేగంగా వస్తూ ద్విచక్రవాహనాన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై వెళుతున్న కులాయప్ప అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మస్తాన్‌బీని పోలీసులు హుటాహుటిన తమ మొబైల్ వాహనంలోనే మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. బి.కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి కుల్లాయప్ప మృతదేహాన్ని కూడా

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుల్లాయప్ప, మస్తాన్‌బీ

పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న మృతుల కుటుంబీకులు మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి చేరుకుని బోరున విలపించారు. మృతుడు కుల్లాయప్పకు కుమారి, ఫాతిమా అనే ఇద్దరు భార్యలు మరియు ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతురాలు మస్తాన్‌బీకి ఒక కుమార్తె ఉంది. ప్రమాదం ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని బి.కొత్తకోట ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

అప్రోచ్ రోడ్డును వెంటనే పూర్తి చేయండి: ఎమ్మెల్యే

కమలాపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త:

కమలాపురం - కడప జాతీయ రహదారి పాపాగ్ని అప్రోచ్ రోడ్డు గురువారం వరద ఉధృతికి కోతకు గురైన విషయం తెలిసిందే. శుక్రవారం అప్రోచ్ రోడ్డును ఎమ్మెల్యే రవీం ద్రనాథ్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పాపాగ్ని - వెలిగల్లు ప్రాజెక్టు గేట్లు తాత్కాలికంగా మూసేయాలని డ్యాం అధికారులను ఆదేశించారు. రాత్రి, పగలు నిరంతరం పనులు చేసి రోడ్డు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను హెచ్చరించారు. ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు లేకుండా ఆదివారం లోగా పనులు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.నరేన్ రామాంజులరెడ్డి, నేషనల్ హైవే అధికారులు, ఆర్అండ్‌బీ ఈఈ నరసింహారెడ్డి, మండల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి ధ్యేయం : ఎమ్మెల్యే

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సం క్షేమానికి వరాలు కురిపిస్తున్నారని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం మండలంలోని బొజ్జావారిపల్లె పంచాయతి పరిధిలోని సారమానుపోడు వడ్డి పల్లె, హరిజనవాడ, అరుంధతివాడ గ్రామాల్లో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఇచ్చి న హామీలకన్నా ఇవ్వనవి కూడ మంజూరు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దేనన్నారు. ముఖ్యంగా సారమానుపోడు వడ్డిపల్లెలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు సా ్వగతం పలికారు. ఈ సందర్భంగా దాదాపు మహిళలం దరిని మీకు జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అం దాయా లేదా అన్న మాటలకు మహిళలు అందాయి సార్ అన్నారు. ఒక్కసారిగా మహిళలు ఇచ్చిన సమాధాన్ని రెట్టిం పు ఉత్సాహంతో గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని మరింత

ఉత్సాహంతో నింపారు. గ్రామంలోని ప్రజాప్రతినిధులు ఎ మ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, పంజం సుకుమార్‌రెడ్డి, ధ్వ జారెడ్డి, తోట శివసాయిలకు స్వాగతాన్ని పలికారు. అనం తరం గ్రామంలోని పలు సమస్యలను స్థానిక సర్పంచ్, మా విళ్ల సుబ్రమణ్యం, సుబ్బయ్య ఆధ్వర్యంలో పరిష్కారానికి ఎమ్మెల్యేసు ముఖంగా కలిగినట్లు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో కన్వీనర్ సుధాకర్‌రాజు, రమేష్, నాగేంద్ర, పాలెం కోట రత్న మ్మ, ఎంపిడిఒ నాగార్జున, తహశిల్దారు రామ్మో హన్, వైసిపి నాయకులు వినోద్‌కన్నా, హరికిష్టారెడ్డి, సుదర్శన్‌రాజు, రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలి

జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

కలికిరి, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండలాల్లో నేరాల నియంత్రణకు పోలీసు సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పోలీసు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం కలికిరి పోలీసు స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఆకస్మికంగా తనిఖీచేశారు. పోలీసు స్టేషన్ ఆవరణ పరిసరాలను పరిశీలించారు. అనం తరం కేసులకు సంబంధించిన రికార్డులను చూసి, పోలీసులు నిర్వహిస్తున్న విధులపై ఆరా తీశారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ సమస్యలపై పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యా

పోలవరంకు పోగ.. అమరావతికి అగ్గిపెట్టిన జగన్

ఇలాంటి పాలన మనకు అవసరమా ?

యువ సంఘర్షణ యాత్రలో ప్రశ్నించిన ఆదినారాయణ రెడ్డి

ప్రొద్దుటూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పోలవరానికి పొగ అమరావతికి అగ్గిపెట్టడని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు తదిపురాళ్ల ఆదినారాయణ రెడ్డి విమర్శించారు ఆగస్టు రెండున తిరుపతిలో ప్రారంభమైన బీజేవైఎం ఆధ్వర్యంలో యువ సంఘర్షణ యాత్ర శుక్రవారం సాయంత్రానికి ప్రొద్దుటూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ జగన్ తన ప్రజా సంకల్ప యాత్రలో యువతకు రెండున్నర లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తానని అధికారం చేపట్టి మూడేళ్లయిన ఉద్యోగాలు ఎక్కడ కల్పించాడో స్పష్టం చేయాలన్నారు. కడప జిల్లా యువత ఉపాధి కోసం స్టీల్ ఫ్యాక్టరీ నిర్మిస్తానన్న ముఖ్యమంత్రి అడ్రస్ ఎక్కడ అని ప్రశ్నించారు భవన కార్మికుల కు ఉపాధి కల్పించడంలో విఫలమైన ప్రభుత్వం మనకు అవసరమా అని ప్రశ్నించారు రాష్ట్రంలో స్వయంగా ముఖ్యమంత్రి సారా అమ్మడం లేదా అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో గుంతల మయ మైన రోడ్లను మరమ్మత్తులు చేయలేక ప్రభుత్వం చదికుల పడిందని విమర్శించారు ఏపీకి జీవనాధారమైన పోలవరం ప్రాజెక్టుకు ఒక పెట్టారని అమరావతికి అగ్గి పెట్టారని ఆయన విమర్శించారు. ఇలాంటి అరాచకమైన దౌర్జన్యకరమైన పాలన కు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు పి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 5,

ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు వైఎంఆర్ కాలనీని సత్యనారాయణ స్వామి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఘనంగా నిర్వహించారు. మహిళలు, భక్తులు భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, అభిషేకాలు నిర్వహించారు.వైఎంఆర్ కాలనీ సత్యనారాయణ స్వామి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం జరిపారు. వ్రతంలో పాల్గొన్న ముత్తైదువులకు అమ్మవారి శేషవస్త్రాలుగా రవిగుడ్డ, పూలు, గాజులు, ప్రసాదాలు, సత్యనారాయణ ప్రభ సంచికను సంచికను అందజేశారు.

అయిల్‌మిల్ భాజాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ రమేష్‌యాదవ్

ప్రొద్దుటూరు, ఆగస్టు 5

ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు మున్సిపల్ ఉపాధ్యక్షులు ఆయిల్ మిల్ కాజా జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. వేడుకలకు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి ఆయిల్ మిల్ కాజాకు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తినిపించారు. వైస్ చైర్మన్ జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు శ్రేయోభిలాషులు ,మిత్రులు స్వీట్లు తినిపించి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు వారి చిత్రపటాన్ని కార్యకర్తలు బహూకరించారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఉచితంగా బ్రెడ్డు, పండ్లు పంపిణీ చేశారు. ఆయన అభిమానులు వాత్సల్య చారిటబుల్ ట్రస్ట్ అనాథ పిల్లలకు అన్నదానం ఏర్పాటు చేశారు.అక్కడి పిల్లలతో వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారికి అండగా ఉంటామని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ చెప్పారు. పుట్టినరోజు వేడుకల్లో 19 వార్డ్ వైసీపీ కౌన్సిలర్ షేక్ మునీర్, కౌన్సిలర్లు మహమ్మద్ గౌస్,వంగనూరు మురళీధర్‌రెడ్డి, మునీర్, రఘునాథరెడ్డి, ప్రసాద్, మాజీ ఎంపిటిసి భాస్కర్, మనోహర్, లిబర్టీ గైబుసా, పాలగిరి అహమ్మద్,మహమ్మద్ ఇద్రిస్, భాజా పాల్గొన్నారు.

పలు సేవా కార్యక్రమాలు

ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టినరోజు వేడుకలను అభిమానులు సేవా కార్యక్రమాలతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ముందుగా అభిమానుల మధ్య ఆయన కేక్ కటింగ్ చేసి అభినందనలు అందుకున్నారు అనంతరం 19 వ వార్డు కౌన్సిలర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు స్థానిక కృష్ణ రోడ్ లోని కొని రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయిల్ మిల్ భాజా పుట్టినరోజు సందర్భంగా సుమారు వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం శ్రీ వాత్సల్య అనాథ ఆశ్రమంలో స్వయంగా ఆయన అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మదరసా పాఠశాలలోని విద్యార్థులకు భోజన వసతి ఏర్పాటు చేశారు.

5వ వార్డులో వైసిపి గడపగడపకు మన ప్రభుత్వం

ప్రొద్దుటూరు, ఆగస్టు 5

ప్రభాతవార్త

ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని ఐదవ వార్డులో శుక్రవారం సాయంత్రం స్థానిక వైసీపీ నాయకులు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్ల శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి తిరిగి లబ్దిదారులను కలుసుకొని స్వయంగా వారితో సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే అక్కడికక్కడే ఆయన అధికారులతో చర్చించి పరిష్కరించారు. ఇల్లు లేని నిరుపేదలకు సొంతింటి కల సహకారం జగనన్న విద్యార్థి వన జగనన్న వసతి జీవన 0 వడ్డీ పథకం డ్వాక్రా మహిళలకు రుణాల మాఫీ తదితర సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి మండలాధ్యక్షులు చనిపోయిన శేఖర్ యాదవ్ వార్డు నాయకులు చెన్నకేశవరెడ్డి కౌన్సిలర్లు వరి కోటి ఓబుల్ రెడ్డి జిలాన్ వెళ్లాల మహమ్మద్ గౌస్ పిట్టా బాలాజీ సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు రాయపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నవరత్నాలు ఒక బూటకం

(మొదటి పేజీ తరువాయి)

గడుపుకొని వారి ఉనికిని చాటుకుంటున్నారన్నారు. జల యజ్ఞం పేరిట చేస్తున్న కార్యక్రమాలకు ఎక్కడైనా ఒక్క రూపాయ ఖర్చు పెట్టారా అని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీ కి కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ క్రింద నిధులు ఇస్తుంటే దానికి జగన్‌మోహన్ రెడ్డి తండ్రి పేరు పెట్టుకోవడం ఎంత వరకు సమంజసం అన్నారు. డబ్బులు కేంద్ర ప్రభుత్వానిది, పేరు మాత్రం ముఖ్యమంత్రి తండ్రి పేరు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన క్రింద 10 లక్షల ఇళ్లు కేటాయించి, ప్రతి పేదవాడికి సొంత ఇంటిని నిర్మిస్తుంటే ముఖ్యమంత్రి మాత్రం జగనన్న కాలనీలని పేరు పెట్టుకోవడం ఏమిటని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రెండు కుటుంబాలు వ్యవహరిస్తున్న విధానానికి బిజేపీ త్వరలో చెక్ పెడుతుందని, ఇప్పటికే ప్రజలు మండి పడుతున్నారన్నారు. కుటుంబ పార్టీలకు స్వస్తి పలికి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని వారు పిలుపునిచ్చారు. యువత ఉపాధి కోసం, రైతుల కోసం, మహిళల సంరక్షణ కోసం, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం బిజేపీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యువ సంఘర్షణ యాత్ర విజయవంతంగా సాగుతుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజేపీ నాయకులు బొమ్మన సుబ్బరాయుడు, సీనియర్ బిజేపీ నాయకులు నానబాల వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఫకృద్దీన్, బిజేవైఎం ప్రధాన కార్యదర్శి ఓబుల్ రెడ్డి, సురేంద్ర, మణికంఠ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

కొట్టుకుపోయిన పాపాగ్ని అప్రోచ్ రోడ్డును పరిశీలించిన తెదేపా బృందం

కమలాపురం, ఆగస్టు 5,

ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు అంకిరెడ్డి, రైతు నాయకుడు ప్రభాకర్‌రెడ్డిలు శుక్రవారం కొట్టుకుపోయిన పాపాగ్ని అప్రోచ్ రోడ్డును పరిశీలించారు. కడప - అనంతపురం హైవేపై కమలాపురం వద్ద ఉన్న పాపాగ్ని నది గత వరదల్లో కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. అయితే వైసీపీ ప్రభుత్వం శాశ్వత ప్రాతిపదికన చేయాల్సిన పపనులు చేయకుండా తాత్కాలికంగా సుమారు రూ.6కోట్లు ఖర్చు పెట్టి అప్రోచ్ రోడ్డు వేసి చేతులు దులుపుకోవడంతో చిన్నపాటి వర్షాలకు పైన ఉన్న వెలిగల్లు డ్యాం నుంచి నీరు వదలడంతో రోడ్డు మొత్తం పనికి రాకుండా కొట్టుకుపోయిందన్నారు. ఇప్పుడు దీనికి బాధ్యత ఎవరు వహిస్తారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మాజీ ఛైర్మన్ జంపాల నరసింహారెడ్డి, తెలుగు యువత నాయకులు ఎర్రబల్లి సుబ్బారెడ్డి, నాగేంద్రరెడ్డి, రవీంద్రరెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జ్వాలాపురం శ్రీకాంత్ శర్మకు అభినందనలు

ఓబులవారిపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :

బ్రాహ్మణ సేవకుడు జ్వాలాపురం శ్రీకాంత్ శర్మను అంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ సలహాదారునిగా నియమించడం పట్ల ఏపీ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి ఓరుగంటి.అనిల్ కుమార్, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ముకుందపురం. నరేష్ హర్షం వ్యక్తం చేశారు. బ్రాహ్మణులకు, వైసీపీ పార్టీకి శ్రీకాంత్ శర్మ చేసిన సేవలను గుర్తించి బ్రాహ్మణులకు సముచితమైన స్థానం ఇవ్వడం చాలా సంతోషం అని,అందుకుగాను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు..

పొలతల క్షేత్రంలో అంగరంగ వైభవంగా వరక్షి వ్రతం

పెండ్లిమర్రి, ఆగస్టు 5,

ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం గంగనపల్లె పంచాయతీ పొలతల మల్లేశ్వరస్వామి దేవస్థానం నందు శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా దేవాదాయశాఖ, హిందూ పరిరక్షణ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో పృథ్వీనాథ్ శర్మ పురోహితులు మరియు ఆలయ అర్చకులతో ప్రత్యేక వేదికపై పచ్చని తోరణాలు, పూల అలంకరణతో అమ్మవారికి అలంకరణ జరిపి ముత్తయిదువులతో సామూహికంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు వ్రతంలోపాల్గొన్నారు. మహిళలకు ఆలయ నిర్వహణాధికారి మహేశ్వర్‌రెడ్డి, ఛైర్మన్ అంబటి రాజగోపాల్‌రెడ్డి, దేవస్థానం తరుపున ఉచితంగా పూజా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పురోహితులు వరలక్ష్మీ వ్రత విశిష్టతను వరలక్ష్మీ వ్రత కథను మరియు వ్రత మహాత్యంను తెలిపారు. ఈ వ్రతంలో సుమారు వంద మంది మహిళలు పాల్గొన్నారు. తదుపరి ప్రసాదం, అన్నప్రసాద వినియోగం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు, పురోహితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

సారా వ్యాపారిపై పీడీ యాక్ట్..

కడప క్రైం, ఆగస్టు 5, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు మండలం నేతాజీనగర్‌కు చెందిన కాటం పపవీరేంద్ర అనే సారా వ్యాపారస్థుడిపై పౌర భద్రతకు ముప్పు వాటిల్లకుండా ఏపీ అక్రమ సారా వ్యాపారులు, బందిపోటులు, మాదక ద్రవ్య నేరస్థులు, గూండాలు, వ్యభిచార నేరస్థులు మరియు భూ కబ్జాదారులు, ప్రమాదకర కార్యకలాపాల నిరోధక చట్టం కింద అతనిపై పీడీ యాక్ట్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. ఇతను గత 3 సంవత్సరాలుగా సారా వ్యవ్యాపారస్థుడు. ఇతను నాటు సారాను కొనుగోలు చేయుట, అమ్ముట, రవాణా చేయుట వంటి కేసుల్లో నిత్యం పాల్గొంటుండడంతో పీడీ చట్టం ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు డీఎస్పీ జి.చెంచుబాబు పర్యవేక్షణలో కడప జిల్లా కలెక్టరు విజయరామరాజుకు పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులను జారీ చేయమని ప్రతిపాదనలు సమర్పించారు. దీనిపై శుక్రవారం కలెక్టరు ఉత్తర్వులు జారీ చేశారు. సంబంధిత ముద్దాయిపై సెంట్రల్ జైలు అధికారులకు అందజేయడం జరిగింది. అక్రమ సారా రవాణా మరియు వ్యాపారం, సహకరించిన వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పై తెలిపిన సారా వ్యాపారస్థుడిని అరెస్టు చేసి పీడీ చట్టం కింద నిర్బంధ ఉత్తర్వులు పొందేందుకు కృషి చేసిన సంబంధిత పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు.

అత్యంత భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వేడుకలు

ఓబులవారిపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త:

రైల్వేనియోజకవర్గంలోని 5 మండలాల్లో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో గౌరీ అమ్మవారికి వరలక్ష్మీ వ్రతం పూజలు నిర్వహించారు. అన్ని విధాలా అమ్మవారు తమ భర్తలకు ఎటువంటి ఆపదలు లేకుండా ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారికి పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో గౌరీమాత దేవాలయాల్లో భక్తులు పూజించారు. ఈ సాంప్రదాయం పూర్వం నుంచి వస్తోందని కుటుంబంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ పూజలు చేస్తే అమ్మవారి అనుగ్రహం ఉంటుందని ప్రతీతని భక్తులల ప్రగాఢ నమ్మకం.

వైభవంగా శ్రావణమాస ఉత్సవాలు

గోపవరం,ఆగస్టు 5 ప్రభాతవార్త;

మండలంలోని అన్ని గ్రామాలలో అంగరంగ వైభవంగా రెండవ శ్రావణ మాసోత్సవాలను శుక్రవారం ఉదయం నుంచి సాయత్రం వరకూ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఇందులో బాగంగా వల్లెరవారిపల్లెకు సమీపానున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో నరసింహ స్వామివారి స్వాతి నక్షత్రం సందర్భంగా ప్రత్యేక వ్రత పూజలను నిర్వహించారు. ఆలయ పూజారి పెంచలయ్య స్వామి వారి కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు, కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమాల పట్లా భక్తులు ఆనందోత్సాహాలను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి ప్రదాన నాయకులు గుర్రంపాటి వెంగళ్‌రెడ్డి,మెడికల్ స్టోరు సుబ్బరాజు,శ్రీదర్,సమీప గ్రామాలకు చెందిన ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

పట్టలు లేకుండా ఇసుక తరలింపు-ఇక్కట్లలో ప్రయాణికులు

గోపవరం,ఆగస్టు 5 ప్రభాతవార్త;

మండలంలో ఇసుక క్వారీ ఉన్న విషయం తెలిసిందే,ఈ మేరకు ట్రాక్టర్లు,లారీలతో రాత్రినక పగలనక ఇసుకను తరలిస్తూన్నారు,అయితే వాహణాలలోని ఇసుక పైన పట్టలు లేక పోవడంతో ఇటు స్థానికంగా నివాసాలుంటున్న ప్రజలు అటు ప్రయానీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు,ఈ విషయంపై పలు మార్లు సంబందిత అదికారులకు వినతి పత్రంద్వారా తెలిపామని స్థానికంగా నివాసాలుంటున్న ప్రజలు తెలిపారు,అదే విదంగా పట్ట లేకుండా ఇసుకను తరలించే సమయంలో దువ్వలేసి వెనుక వస్తూన్న ద్విచక్ర వాహణ దారుల పరిస్థి అగమ్య గోచరంగా మారింది,ఇదే పరిస్థితి రహదారికి ఇరువైపులా నివాసం ఉన్న ప్రజలకు ఏర్పడింది,ఇప్పటికైనా సంబందిత అదికారులు తగిన చర్యలు చేపట్టి ఇసుకను తరలిస్తూన్న వాహణాల పైన తప్పని సరీగ్గా పట్టలు ఉండే విదంగా చర్యలు చేపట్టి ఆదుకోవాని మండల ప్రజలు కోరుతున్నారు,

జగనన్న కాలనీలో పక్కా గృహాలు వెంటనే పూర్తి చేయాలి

- ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, ఆగస్టు 5,

ప్రభాతవార్త:

జగనన్న కాలనీల్లో పక్కా గృహాలు వెంటనే పూర్తి చేయాలని లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి హౌసింగ్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని లక్కిరెడ్డిపల్లె జగనన్న కాలనీలో జరుగుతున్న పక్కా గృహాల పనులను పరిశీలించి పక్కా గృహాల కొరకు ప్రభుత్వం మంజూరు చేసిన సామగ్రిని లబ్ధిదారులకు అందజేసి తహసీల్దారు నాగప్రసన్న లక్ష్మీతో రెవెన్యూ సమస్యలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ రామ్మోహన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప సర్పంచ్ రాజారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాన్‌బాషా, సర్పంచి సిద్దక నాగిరెడ్డి, మైనార్టీ నాయకులు నన్నే సాహెబ్, బాబ్‌జాన్, వైఎస్ఆర్‌సీపీ నాయకులు లక్ష్మీరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఒంటిమిట్టకు చేరిన బిజెపి సంఘర్షణ యాత్ర

ఒంటిమిట్ట, ఆగస్టు5 ప్రభాతవార :

బారతీయ జనతా యువమెర్చా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ సంఘర్షణ యత్రాశుక్రవారం ఒంటిమిట్టకు చేరింది.ఈ యాత్రకు మండల బిజెపి ఆధ్యక్షుడు బాలరాజు శివరాజు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఒంటిమిట్టలో ర్యా లీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు జరిగేటువంటి ఆన్యాయాల పైన ఆక్రమాల పైన ప్రజలకు తెలియజేయడం కోసంఈ యాత్ర నిర్వహిస్తున్నట్లు బిజె పి రాష్ట్ర కార్యవర్గసభ్యులు పోతుగుంట రమేష్‌నాయుడు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న ఆటవిక పరిపాలన పై ప్రజలలో చైతన్య తీసుకురావడమే ఈ యా త్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈకార్యక్రమంలోబిజెపి యువమెర్చా రాష్ట్ర ఉపాధ్య క్షుడు బండి ఆనంద్ మండల నాయకుడు పేరూరు కోండయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సుడిగుండంలో కస్తూర్బా పాఠశాల

- అరకొర వసతులతో విద్యార్థులు - మంచినీటి కొరతతో ఇబ్బందులు

నిరసన తెలుపుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు

ఓబులవారిపల్లె, ఆగస్టు 5,

ప్రభాతవార్త:

మండల పరిధిలోని కడప - చెన్నై ప్రధాన రహదారి చిన్నఓరంపాడు హైవే రోడ్డుపక్కన ఉన్న కస్తూర్బా పాఠశాల సమస్యల సుడిగుండంలో కొట్టు మిట్టాడుతోంది. ఒక పక్క ఉపాధ్యాయుల కొరత, మరోపక్క నీటి సమస్య. నీరు లేక టాయిలెట్లు అపరిశుభ్రత తదితర సమస్యలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత నెల రోజులుగా నీరు లేక విద్యార్థుల తల్లిదండ్రులే దుకాణాల నుంచి మంచినీటి ప్యాకెట్లు తీసుకొచ్చి విద్యార్థులకు అందజేయడంతో ఈ మధ్య కొన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్నారు. వసతులు కల్పించాలని శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఆవరణంలో నిరసన తెలిపి స్థానిక పాఠశాల ప్రిన్సిపల్‌కు, ఉపాధ్యాయులకు వసతులు కల్పించాలని విన్నవించారు.అన్ని విధాలా విద్యార్థులకు సమస్యలు లేకుండా కనీస సౌకర్యాలు కల్పించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

వైభవంగా వరలక్ష్మీ వ్రతం..

దువ్వూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త:

దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులోని శ్రీకోదండ రామస్వామి దేవాలయంలో శుక్రవారం శ్రీవరలక్ష్మీ వ్రతాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రతం నందు పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు. అనంతరం పూజాది కార్యక్రమాలు నిర్వహించిన పురోహితుడు నరసింహయ్య తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ వెంకట సుబ్బయ్య, ఎడమడకలోని చెన్నకేశవస్వామి ఆలయంలో నిర్వహించిన వరలక్ష్మీ వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలోని దేవాలయాల్లో వరలక్ష్మీ వ్రత వేడుకలను వైభవంగా నిర్వహించారు.

వైసీపీలో నేరస్థులు, రేపిస్టులకే అందలం..

జమ్మలమడుగు, ఆగస్టు 5,

ప్రభాతవార్త:

వైసీపీలో నేరస్థులు, రేపిస్టులకే అందలం ఎక్కిస్తారని తెదేపా పార్లమెంటు అధ్యక్షులు లింగారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జమ్మలమడుగు తెదేపా కార్యాలయంలో పార్లమెంటు అధ్యక్షులు లింగారెడ్డి, జమ్మలమడుగు ఇన్‌ఛార్జి దేవగుడి భూపేశ్‌రెడ్డి, జంబాపురం రమణారెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి ఉన్నతోట శీను, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి ఖల్లా యగిరి ఖదీర్ ఏపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపాలో నేరస్థులు, రేపిస్టులతో రాజకీయ పార్టీ కాదు రాసలీలల పార్టీగా మారిందన్నారు. ఎంపీ గోరంట్ల మాధవ్ చేసిన పనికి పార్లమెంటులో రాష్ట్రాల ఎంపీలు మిగతా రాష్ట్రాల ఎంపీల ముందు సిగ్గుతో తలదించుకొనే పరిస్థితి తెచ్చారన్నారు. మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన మాధవ్‌పై చర్యలు తీసుకొని వెంటనే అతన్ని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి పొన్నతోట శ్రీనివాసులు, జిల్లా ఎస్సీ కార్యదర్శి జయచంద్ర, జిల్లా ముస్లిం కార్యదర్శి సయ్యద్, రాజారెడ్డి, శివారెడ్డి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కుందూనదికి పోటెత్తిన వరదనీరు

రాజుపాళెం,ఆగష్టు5, ప్రభాతవార్త.

కుందూనది ఎగువప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు శుక్రవారంకుందూనదిలో వరదనీరు పోటెత్తినది,నీటిపారుదల శాఖ అధికారులు తెలిపిన సమాచారం మేరకు 30వేల క్యూసెక్కుల వరదనీరు నదిలో ప్రవహిస్తున్నట్లు తెలిపారు. నది పరీవాహక ప్రాంతాలను యస్ఐ కృష్ణంరాజునాయక్ తనసిబ్బందితో పరిశీలించారు. పాతవంతెన మీదుగా వరదనీరు ప్రవహిస్తున్నందున రాకపోకలు నిలిపివేశారు.

జూనియర్ సివిల్ జడ్జి సుభాన్‌బండేకు ఘనసన్మానం

నందలూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలంలో జూనియర్ సివిల్‌జడ్జిగా మంటపంపల్లె వాసి సుభాన్‌బండే ఎంపిక కావడం, ఆయన కొన్నేళ్ల క్రితం నందలూరు కోర్టులో న్యాయవాది వృత్తిని ప్రారంభించి ఆ తర్వాత కడప కోర్టులో తన న్యాయవాద వృత్తిని కొనసాగిస్తూ న్యాయాధికారులు, సహన్యాయవాదుల ప్రశంసలు పొందుతూ ఇటీవల జరిగిన జూనియర్ సివిల్‌జడ్జి రాత పరీక్షలో మంచి ఉత్తీర్ణత సాధించి జూనియర్ సివిల్‌జడ్జిగా ఎంపికైన సందర్భంగా నందలూరు బార్‌అసోసియేషన్ వారు నందలూరు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దాసరి నరసింహులు ఆధ్వర్యంలో జూనియర్ జడ్జి సుభాన్‌బండేకు సన్మానసభ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులందరూ ఆయనతో వారికున్న అనుబంధాలను, ఆత్మీయతలను గుర్తు చేసుకొంటూ ఘనంగా సత్క రించారు. పలువురు న్యాయవాదులు ఆయనను ప్రశంసలతో ముంచెత్తారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎజిపి షమివుల్లాఖాన్, మాజి ఎజిపి షేక్‌మహ్మద్ అలీ, ఎవి సుబ్రమణ్యం, ఒవి క్రిష్ణారెడ్డి, డి.మల్లికార్జున, జి.సుబ్బరామయ్య, హెచ్.ఆనంద్ కుమార్, అనుదీప్, మహ్మద్‌అలీ, మహిళా న్యాయవాది ఆషియా పాల్గొన్నారు.

ఉపేంద్ర, రవీంద్రలకు మెరుగైన వైద్యం అందించాలి : సీఐటీయూ

కడప వైద్య విభాగం, ఆగస్టు 5, ప్రభాతవార్త:

కడప వైఎస్ఆర్ జిల్లా వేముల మండలం యురేనియం కర్మాగారంలో గాయాలపాలైన ఉపేంద్ర, రవీంద్రలకు మెరుగైన వ

విలీనం పేరుతో పాఠశాలలు మూసివేయడం దారుణం

బద్వేలు, ఆగస్టు 05 ప్రభాతవార్త :

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం పాఠశాలల విలీనం పేరుతో మూసివేయడం దారుణం అని రాయలసీమ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ అన్నారు. జీవో నెం.117 ను రద్దు చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ గ్రామాలలో పాఠశాలలు మూసివేయవద్దని విద్యా సంవత్సరం ప్రారంభంలోనే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాలలో కూడా విద్యార్థులు, తల్లిదండ్రులు వివిధ రూపాలలో ఆందోళనలు చేసిన విషయం విధితమే. జీవో నెం.117 ను రద్దు చేయాలని మరో వైపు ఉపాధ్యాయులు ఆందోళన చేస్తున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచన చేసి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పాఠశాలల విలీనాన్ని ఉపసంహరించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఆర్ఎస్యు నాయకులు ఓబులేసు, విజయ్,రవి పాల్గొన్నారు.

చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

బద్వేలు, ఆగస్టు 05 ప్రభాతవార్త :

పట్టణంలోని నెల్లూరు రోడ్ భారత్ పెట్రోల్ బంకు వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా మోటర్ సైకిల్ చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మైదుకూరు డిఎస్పీ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలో భాగంగా శుక్రవారం ఎస్ఐ శ్రీకాంత్, పోలీసు సిబ్బంది వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో మోటర్ సైకిల్ చోరీకి పాల్పడి, ఏటిఎం పగలగొట్టి నగదు దొంగలించేందుకు విఫలయత్నం చేసిన వ్యక్తిని మరియు ఒక మైనర్ బాలుడిని పట్టుకొని వారి వద్ద నుండి రెండు మోటర్ సైకిళ్ళను రికవరీ చేసి కోర్టు నందు హాజరుపరచనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది రఫి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీవ్రతం

రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త

రైల్వేకోడూరు మండలంలో శోభాయమానంగా వరలక్ష్మీవ్రతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుండే భక్తులు గుండాలపల్లె వద్ద ఉన్న అమ్మవారి గుడివద్ద పూజలు చేస్తూ ఘనంగా వరలక్ష్మీవ్రతాన్ని నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు ఎటువంటి ఆసౌకర్యం లేకుండా పూజా పురస్కారాలతో పాటు అన్నదానం, కేసరి తదితర అన్న ప్రసాదాలను ఉచితంగా అందజేశారు.

కుక్కల దాడిలో జింక మృతి

ములకల చెరువు, ఆగస్టు 5, ప్రభాతవార్త:

కుక్కల దాడిలో కృష్ణజింక మృతి చెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. ఫారెస్ట్ అధికారుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కదిరి రోడ్డులోని పెట్రోలు బంకు సమీపంలో జింక సమీప పొలాల నుంచి రోడ్డు దాటుతుండగా అక్కడే ఉన్న కుక్కలు జింకపై దాడి చేశాయి. అటుగా వెళ్తున్న వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని ఫారెస్ట్ అధికారులకు అప్పజెప్పారు. ఫారెస్ట్ అధికారులు చికిత్స చేసేలోపే మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. మృతి చెందిన జింకను కనుగొండి అడవిలోకి తీసుకెళ్లి ఖననం చేసినట్లు ఫారెస్ట్ అధికారులు గోపాల్‌రెడ్డి, ప్రసాద్‌లు తెలిపారు.

నారా చంద్రబాబు, లోకేష్‌పై విమర్శలు తగదు

ములకల చెరువు, ఆగస్టు 5, ప్రభాతవార్త:

సీఎం, తెదేపా జాతీయ పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని తెదేపా రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కుమార్తె మరణంపై వైసీపీ విషప్రచారాలు చేయడం తగదన్నారు. కంఠమనేని ఉమామహేశ్వరితో నారా లోకేష్ గొడవపడ్డారని, హెరిటేజ్‌లో ఉమామహేశ్వరితో కోట్లు పెట్టుబడులు పెట్టించి ఆ డబ్బుల కోసం వచ్చిన ఆమెను చంద్రబాబు అసభ్యంగా దూషించారని, ఆ కారణం చేతనే ఆమె ఆత్మహత్య చేసుకున్నారని నిస్సిగ్గుగా అసత్య ప్రచారాలు చేసిన దేవేందర్‌రెడ్డిని, అతనికి వంతపాడిన విజయసాయిరెడ్డిలపై కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. క్రమశిక్షణ కలిగిన నందమూరి, నారా, కంఠమనేని కుటుంబాలపై రాజకీయ లబ్ధి కోసం ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

వాడవాడలా వరలక్ష్మీ వ్రతం

ములకల చెరువు, ఆగస్టు 5, ప్రభాతవార్త:

మండలంలో శుక్రవారం వాడవాడలా వరలక్ష్మీ వ్రతం వేడుకలు వైభవంగా జరుపుకున్నారు. సోంపాళ్యంలోని చౌడేశ్వరీ ఆలయం, స్థానిక పీటీఎం రోడ్డులోని కన్యకాపరమేశ్వరిదేవి అమ్మవారి ఆలయం, ముత్యాలమ్మ అమ్మవారి ఆలయాల్లో మహిళలు పాల్గొని అమ్మవారి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మరికొంత మంది ఇళ్లలోనే వరలక్ష్మీ వ్రతం వేడుకలు వైభవంగా జరుపుకున్నారు.

కురబలకోటలో వరలక్ష్మి వ్రతం

కురబలకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :

మండలంలో వరలక్ష్మి వ్రతాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల కేంద్రమైన కురబలకోటలోని వైశ్యబజార్‌లోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలకరణచేసి పూజలు నిర్వహించారు. రామాలయం, తెట్టులోని సంతాణవేణుగోపాలస్వామి ఆలయం, అంగళ్ళు పోరెడ్డివారిపల్లెలోని రామాలయం, కమతంపల్లెలోని రామాలయం, మొలకావారిపల్లెలోని రామాలయంలో మహిళలు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తీవ్ర జ్వరంతో మహిళ మృతి

మదనపల్లెక్రైం, ఆగస్టు 5 ప్రభాతవార్త :

తీవ్ర జ్వరం రావడంతో ఓ మహిళ అస్వస్థతకు గురై శుక్రవారం మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో మృతి చెందింది. అవుట్‌పోస్టు పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. బి.కొత్తకోట మండలం పెద్దమేకలవారిపల్లెకు చెందిన వెంకటరమణా రెడ్డి భార్య నారాయణ మ్మ(60)కు గతవారం రోజులుగా తీవ్ర జ్వరంతో బాద పడుతోంది. మదనపల్లె జిల్లా ఆసుపత్రికి చికిత్సల నిమిత్తం తీసుకువచ్చారు. చికిత్సలు చేస్తున్నప్పటికి ఆరోగ్యం క్షీణించడంతో మృతి చెందింది.

వైభవంగా వరలక్ష్మి వ్రతం పూజలు

మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :

పట్టణంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం పూజలు వైభవంగా జరిగాయి. పలు ఆలయాల్లోనూ, ఇళ్ళల్లో పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రెడ్డప్పనాయుడు కాలనీలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అతిథిభవనం వద్ద వరలక్ష్మివ్రతం పూజలను ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రావణమాసంలో హిందువుల ఇళ్ళన్నీ దేవాలయాలుగా మారుతాయన్నారు. ఈనెలలో శ్రావణ శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం ఎంతో ప్రాధాన్యత సంతరించుకొందన్నారు. అష్టలక్ష్మిల్లో వరాలు ఇచ్చే తల్లి వరలక్ష్మి అని శ్రావణ శుక్రవారం రోజున ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా పూజిస్తారన్నారు.

వాల్మీకి బోయల ఎస్టీ సాధనే లక్ష్యం

విఆర్‌పిఎస్ అధ్యక్షులు నరసింహులు

మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :

వాల్మీకి బోయలను ఎస్టి జాబితాలో చేర్చాలని, నిరుపేదల బోయల అభ్యున్నతి కోసం లక్ష్యంగా పనిచేయనున్నట్లు విఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పొదల నరసింహులు తెలిపారు. శుక్రవారం రూరల్ మండలంలోని కాశీరావుపేట సమీపంలో సుబ్రమణ్యంస్వామి ఆలయంలో విఆర్‌పిఎస్ నాయకులు పూజలు నిర్వహించారు. వాల్మీకి రిజర్వేషన్లు సాధన కోసం ఏర్పాటు చేసిన విఆర్‌పిఎస్‌ను ప్రకటించారు. వాల్మీకబోయన సంక్షేమం కోసం పొదలు నరసింహులు చేస్తున్న సేవలను నాయకులు గంగరాజు, అద్దాల నాగరాజు, బొగ్గిటి క్రిష్ణమూర్తి, కిట్టన్నలు కొనియాడారు. అనంతరం నరసింహులు మాట్లాడుతూ గత 15సంవత్సరాలుగా విఆర్‌పిఎస్‌లో పనిచేస్తూ వాల్మీకులను ఎస్టి సాధన కోసం పనిచేయడం జరిగిందన్నారు. వాల్మీకులను ఎస్‌టిజాబితాలో చేర్చేవరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలుకొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోవిందు, మేకల విజయ్, వేణుగోపాల్, శ్రీనివాసులు, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంపి గోరంట్ల మాదవ్‌ను సస్పెండ్ చేయాలి

తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు చినబాబు

మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :



వీడియోకాల్‌లో మహిళలతో అసభ్యకరంగా ప్రవర్తించిన హిందూపూర్ ఎంపి గోరంట్ల మాదవ్‌పై తక్షణం చర్యలు తీసుకొని ఎంపి పదవినుంచి సస్పెండ్ చేయాలని తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు తెలిపారు. శుక్రవారం అయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా నాయకుల్లో క్రమశిక్షణ రోజు రోజుకు తగ్గుతోందని మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. పార్లమెంటు సభ్యులుగా ఉన్న మాదవ్ న్యూడ్ వీడియో ద్వారా మహిళల పట్ల చేసిన ప్రవర్తన సభ్యసమాజం తలదించుకునేలా ఉందన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని మరోక్కసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వైకాపా నాయకులపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు దొరస్వామినాయుడు, ఆర్‌జె.వెంకటేష్, సురేంద్రయాదవ్, రఫి, విజయమ్మ పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలంటూ తహశీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ నాయకులు చేపడుతున్న దీక్ష శుక్రవారం 16వ రోజు కొనసాగింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎస్సీ వర్గీకరణపై కేంద్ర ప్రభుత్వం స్పందించాలంటూ, వర్షాకాల పార్లమెంటు సమావేశాల నందు బిజెపి ప్రభుత్వం వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నాయకులు ఆరేటి వాసు, మనోహర్, మొపూరి రాజా, శ్రీరాములు,ఎర్రప్ప, రవీంద్ర, రెడ్డిశేఖర్, మోహన్, మధు,కదిరప్ప పాల్గొన్నారు.

ఇంటి ముంగిటికే సంక్షేమ ఫలాలు

గడప గడపలో ఎమ్మెల్యే నవాజ్‌బాషా

మదనపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :

అర్హులైన ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 6వ వార్డులో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వార్డులో సమస్యలను విన్నవించారు. వీటి పరిష్కారానికి కూడా త్వరితగతిన చర్యలు తీసుకొంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాల పేరుతో పేదలకు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రతిపేదవాని ఇంటివద్దకు సంక్షేమ ఫలాలు మంజూరు చేయడం జరుగుతోందన్నారు. ముఖ్యంగా పక్కాగృహాలు, పెన్షన్లు, వృత్తిదారులకు పథకాలు లాంటివి ఇవ్వడం జరుగుతుందన్నారు. మూడేళ్ళలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. నవరత్నాల పథకాలు లబ్దిపొందుతున్న ఇళ్ళవద్దకు వెళ్ళి అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీల, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లు ప్రసాద్, ఎస్‌వి.రమణ, ఆర్‌వి.శివారెడ్డి, రామిశెట్టి శివయ్య, డిస్ రామక్రిష్ణారెడ్డి, శారదారెడ్డి, భానుప్రకాష్, నాయకులు రఫి, ఎస్‌ఎ.కరీముల్లా, సుధాకర్, రహీం, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పిటిఎంలో వైభవంగా వరలక్ష్మి వ్రతం

పెద్దతిప్పసముద్రం, ఆగస్టు 5 ప్రభాతవార్త :

పిటిఎంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం పూజలు వైభవంగా జరిగాయి. పలు ఆలయాల్లోనూ, ఇళ్ళల్లో పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండలాల్లోని బూర్లపల్లె, రంగసముద్రం, కందుకూరు, మల్లెల, టి.సదుం, కమ్మచెరువు, మద్దయ్యగారిపల్లె, బూచిపల్లె, మడమూరు,సపంతికోట, అంకిరెడ్డిపల్లె, పులికల్లు, రావూరివారిపల్లె తదితర గ్రామాల్లోసైతం వరలక్ష్మి వ్రతాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మహిళలు మాంగళ్య పూజలు, పసుపు, కుంకుమ వంటివి ఇచ్చిపుచ్చుకొన్నారు. అనంతరం భక్తులు దేవాలయాలకు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈనెలలో శ్రావణ శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం ఎంతో ప్రాధా న్యత సంతరించుకొందని పూజారులు తెలిపారు.అష్టలక్ష్మిల్లో వరాలు ఇచ్చే తల్లి వరలక్ష్మి అని శ్రావణశుక్రవారం ప్రతిఒక్కరూ పూజిస్తారన్నారు.

ఎంపీ గోరంట్ల మాధవ్‌ను సస్పెండ్ చేయాలి

– టీడీపీ నాయకురాలు పర్వీన్‌తాజ్

బి.కొత్తకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :

మహిళలను లైంగికంగా వేధించిన ఎంపీ గోరంట్ల మాధవ్‌ను వెంటనే పార్లమెంటు నుంచి బర్తరఫ్ చేయాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పర్వీన్ తాజ్ లోకసభ స్పీకర్‌ను కోరారు. శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ వైసీపీలో నేరస్తులకు, రేసిస్టులకు అందలం దక్కుతోందని ఆమె వైసీపీ అధినాయకత్వాన్ని విమర్శించారు. ఎంపీ గోరంట్ల మాధవ్‌పై గతంలోనే 376, 302, 506 సెక్షన్ల కింద కేసులున్నాయని తెలిసి కూడా జగన్‌మోహన్‌రెడ్డి అతనికి ఎంపీ టికెట్ ఇవ్వడం ఎంతవరకు సబబు అని ముఖ్యమంత్రిని ఆమె ప్రశ్నించారు. నాయకులంటే ప్రజలకు ఆదర్శంగా ఉండాలే కానీ వైసీపీ నేతలు రేపిస్టులకు, మహిళలను వేధించే ఆకతాయిలకు అండగా ఉంటూ రాష్ట్రంలో అరాచక శక్తులను ప్రోత్సహిస్తున్నారని దుయ్యబట్టారు. మహిళలను లైంగికంగా వేధించిన గోరంట్ల మాధవ్ లాంటి క్రిమినల్స్‌కు పార్లమెంటులో ఉండు అర్హత లేదన్నారు. ఆయనను ఎంపీ పదవి నుండి బర్తరఫ్ చేయాలని కోరారు. వైసీపీలో 151 మంది ఎమ్మెల్యేలు ఉంటే అందులో 86 మందిపై క్రిమినల్ కేసులున్నాయని, దీనిని బట్టి చూస్తేనే వైసీపీ అరాచకం అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు చావిడి కిట్టన్న, రవికుమార్, ప్రభాకర్, పద్మనాభ, మదార్‌సాబ్, చంద్రశేఖర్, రమణ తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

బి.కొత్తకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :

బి.కొత్తకోటలోని వివిధ సచివాలయాలను తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శుక్రవారం బి.కొత్తకోట నగర పంచాయతీలోని 1, 2, 4 సచివాలయాలను తనిఖీ చేశారు. సచివాలయాలకు వస్తున్న ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయాల ద్వారా ప్రజలకు సత్వర సేవలందించాలన్నారు. సచివాలయాలకు వచ్చే అర్జీదారులను గౌరవిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలన్నారు. బి.కొత్తకోట నగర పంచాయతీ అభివృద్ధికి తన సాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, ఆర్ఐ బాలాజీ, సింగిల్ విండో ప్రెసిడెంట్ తిరుమల అమర్‌నాథ్, మాజీ ఎంపీపీ ఖలీల్‌అహ్మద్, రాయలసీమ స్కూల్ కరెస్పాండెంట్ రమేష్‌రెడ్డి, ఎస్ఎస్.ఫయాజ్, మాజీ ఉపసర్పంచ్ మాలిక్, నక్కా మహేష్, కంచి బలరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నలుగురిపై హత్యాయత్నం కేసు నమోదు

బి.కొత్తకోట, ఆగస్టు 5 ప్రభాతవార్త :

నిమ్మనపల్లికి చెందిన కృష్ణచైతన్యను కత్తితో పొడిచి గాయపరిచిన తనకల్లు మండలం ఎర్రబల్లికి చెందిన శేఖర్‌తో పాటు మరో ముగ్గురిపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి... సత్యసాయి జిల్లా తనకల్లు మండలం ఎర్రబల్లికి చెందిన శేఖర్‌కు తేజస్వినితో 15 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. అయితే ఆరేళ్ల క్రితం తేజస్విని నిమ్మనపల్లికి చెందిన కృష్ణచైతన్యతో చనువుగా ఉందన్న కారణంతో విడాకులు తీసుకున్నారు. కాగా బుధవారం రాత్రి కృష్ణచైతన్య బి.కొత్తకోటలో భోజనం చేసి క్వారీ వద్దకు వెళుతుండగా ఎర్రబల్లికి చెందిన శేఖర్, మరో ముగ్గురు స్నేహితులతో కలసి వచ్చి కృష్ణచైతన్యపై దాడి చేసి కత్తితో పొడిచి గాయపరిచారు. గాయపడిన కృష్ణచైతన్యను స్థానికులు మదనపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు. బాధితుడు కృష్ణచైతన్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎర్రబల్లికి చెందిన శేఖర్, అతడి స్నేహితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.

ఓటర్ల నమోదు పారదర్శకంగా చేపట్టాలి

– ఎన్నికల డీటీ హరిప్రసాద్

తంబళ్లపల్లె, ఆగస్టు 5 ప్రభాతవార్త :

జాతీయ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటర్ల నమోదు కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించనున్నట్లు ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎన్నికల నమోదులో బూత్‌లెవెల్ అధికారులు, సూపర్‌వైజర్లు ఓటర్ల నమోదుకు ఫారం 6,7,8 వివరాలు సరిచూసుకోవాలని చెప్పారు. నూతన ఓటరు నమోదుకు ఫారం-6బి ద్వారా ఓటరుగా గుర్తింపునకు ఆధార్‌కార్డు, ఓటరుకార్డుతో అనుసంధానం చేయాలన్నారు. ఇకపై ఏడాదిలో నాలుగు మాసాలు జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ మాసాల్లో ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్‌వీఎస్‌పీ సిస్టం ద్వారా ఓటరు నమోదు కావాలంటే ఎంజిఎన్‌ఆర్‌జి కార్డు లేదా పాస్‌పోర్టు లేదా డ్రైవింగ్ లైసెన్స్, పాన్‌కార్డు, ఉద్యోగస్తులైతే సర్వీస్‌కార్డు, ప్రజాప్రతినిధులు అయితే ఐడీ కార్డు ద్వారా ఓటరుగా నమోదు కావొచ్చన్నారు. అర్హులైన వారు ఆన్‌లైన్ ద్వారా లేదా బీఎల్‌వోల ద్వారా నమోదు కావొచ్చన్నారు. ఈ పూర్తి కార్యక్రమం ద్వారా దొంగ ఓట్లను నివారించి, చనిపోయిన వారి ఓట్లు తొలగించబడి, కొత్త ఓటర్లు నమోదు కాబడుతాయని, సంబంధించి రాజకీయ పార్టీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

బైకుల చోరీలపై కేసు నమోదు

మదనపల్లెక్రైం, ఆగస్టు 5 ప్రభాతవార్త :

బైకుల చోరీపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు రెండో పట్టణ సిఐ మురళీక్రిష్ణ తెలిపారు. ఇందుకు సంబందించి సిఐ కథనం మేరకు వివరాలిలావున్నాయి. పట్టణంలో కొంతకాలంగా ద్విచక్రవాహనాలు చోరీ కావడంతో బాదితుల ఫిర్యాదు మేరకు శుక్రవారం ఐదు కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. పుంగనూరు రోడ్డులో రాఘవేంద్రకు చెందిన రాయల్ ఇన్‌పీల్డ్, ఆర్‌ఆర్‌వీధిలో లక్ష్మికి చెందిన యాక్టీవా, ప్రశాంతనగర్ రెడ్డెమ్మకు చెందిన రాయల్‌ఇన్‌పీల్డ్ వాహనాలు చోరీకి గురయ్యాయని వాటిపై ఇదివరకే మూడుకేసులు నమోదు చేశామన్నారు. ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు ద్విచక్రవాహనాలు చోరీ కావడంతో బాధితుల ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసినట్లు సిఐ ఈదూర్‌బాషా తెలిపారు. ద్విచక్రవాహన చోరీదారులను అరెస్టు చేస్తామన్నారు.

ఎమ్మెల్యేచే పింఛన్ల పంపిణీ

కలికిరి, ఆగస్టు 5 ప్రభాతవార్త

కలికిరి మండలానికి మంజూరైన సామాజిక భద్రత పింఛన్లు శుక్రవారం కలికిరి మార్కెట్‌యార్డులో పలీఏరు ఎ మ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపనిచేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మైనార్టీకార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ ఇక్బాల్ అమమ్ముద్‌ఖాన్, వైకాపా నాయకులు నల్లారి తిమ్మారెడ్డి, ఎంపిపి వేంపల్లినూర్జహాన్, జెడ్‌పిటిసి పద్మజలోకవర్ధన్, కలికిరి ప్రత్యేక ఆహ్వానితులు రత్నశేఖర్‌రెడ్డి,శివాజి, ఎంపిడిఓ గంగయ్య, తహశీల్దార్ భాగ్యలత,ఎపిఎం దేవసేన, ఎపిఓ సుజాత, ఎఓ మమతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి అభివృద్ధి పథంలో నడవాలి

కేఓఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాల సెక్రెటరీ లిఖిత రెడ్డి

కడప, ఆగస్టు 05 ప్రభాతవార్త



వరలక్ష్మి వ్రతం సందర్భంగా కడప నగరంలోని కందుల ఓబుల్ రెడ్డి మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీలో వ్రతం నిర్వహించారు. విద్యార్థినులు మరియు ఉపాధ్యాయినిలు కలిసి నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాల లో కళాశాల సెక్రెటరీ లిఖిత పాల్గొన్నారు. తమ కళాశాల సాంకేతిక విద్య లో ముందు ఉందని, ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు వెళ్ళాలని ఆ వరలక్ష్మి దేవి వ్రతం చేసి మొక్కుకున్ననాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా గిరిధర్ ఆకుల, చంద్ర కళ,రమేష్ బాబు, రెడ్డి ప్రసన్న, రెడ్డి మురళి, జ్యోతిర్మయి, శ్రావణి, హరిత, లావణ్య, విశ్వనాథ్ రెడ్డి, రవిశంకర్, కమలాకర్,రాములు, గంగ కథలు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందాలి

ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

గుర్రంకొండ, ఆగస్టు 5, ప్రభాతవార్త

పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ ప్రభుత్వాలు ప్రజలకు ఇంత సాధరంగా పథకాలు అందలేదన్నారు. మేనిఫెస్టోలో 9 పథకాలే వున్నా ఇప్పటికి 24 పథకాలను అమలు చేసిన వైసిపి ప్రభుత్వానికి మనమందరం బుణపడి వుంటామని ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్‌రెడ్డిని కొనియాడారు. ప్రస్తుతం మంజూరైన పెన్షన్‌లను 431 అన్ని గ్రామాల లబ్దిదారులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ పెన్షన్‌లను ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు అధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగ

వైభవంగా వరలక్ష్మీ వ్రతం మహోత్సవం

వ్రతంలో పాల్గొన్న 164 మంది శాశ్వత ఉభయదారులు

బద్వేలు అర్బన్, ఆగష్టు 05 ప్రభాతవార్త :

శ్రావణ మాసం పురస్కరించుకొని శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆర్యవైశ్య వర్తక సంఘం,ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి తెల్లవారుజామునే వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవోపేతంగా నిర్వహించారు. అనంతరం గతంలో అమ్మవారి వెండి రథానికి సహకరించినటువంటి 164 మంది శాశ్వత ఉభయదారులతో శ్రీ వరలక్ష్మీ వ్రతం మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా ఉభయదారుల ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మీతో పాటు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య వర్తకసంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, మహిళా మండలి అధ్యక్షురాలు చింతకుంట ధనలక్ష్మీ మాట్లాడుతూ శ్రావణ మాసం అత్యంత ప్రీతికరమైన మాసం అని, ఈ మాసంలో వరలక్ష్మీ దేవి అమ్మవారిని ఆరాధిస్తే విశేష ఫలితాలు సిద్ధిస్తాయన్నారు. అలాగే వరలక్ష్మీ వ్రతం నిర్వహించడం వలన సకల సౌభాగ్యాలు, సిరి సంపదలతో పాటు అనేక శుభ ఫలితాలు కలుగుతాయన్నారు. అమ్మవారి వెండి రథానికి సహకరించిన శాశ్వత ఉభయదారులందరికీ అమ్మవారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి, వారికి అమ్మవారి ప్రసాదాలను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్ దర్శి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు పబ్బతి చక్రపాణి, మెంటా నాగేశ్వరరావు, చాటకొండు వెంకట సుబ్బయ్య, బెస్తవేముల శ్రీనివాసులు, మునగా గోవిందు, యల్లనూరు రమణ, సముద్రాల పుల్లయ్య, ఉరిమి సుబ్బారావు, జొన్నలగడ్డ సుధాకర్‌తో పాటు ఆర్యవైశ్య వర్తక సంఘం మాజీ అధ్యక్షుడు బచ్చు సుబ్రమణ్యం, పిండి లక్షుమయ్య, సగళా రాధాకృష్ణమూర్తి, ఆంజనేయులుతో పాటు పలువురు కమిటీ సభ్యులు, మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివినపుడే ఉత్తమ ఫలితాలు

విద్యా సామాగ్రి వితరణ

బద్వేలు అర్బన్, ఆగష్టు 05 ప్రభాతవార్త :

విద్యార్థులు చిన్న వయసు నుండి కష్టపడి చదివినపుడే మంచి ఉత్తమ ఫలితాలు సాధించగలరని, అప్పుడే చదువు నేర్పిన గురువులకు, పాఠశాలకు, తల్లి దండ్రులకు మంచి గుర్తింపు తెచ్చినవారవుతారని వాసవీ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్ సెక్రటరీ తుమ్మలపెంట సురేష్ బాబు అన్నారు. శుక్రవారం తుమ్మలపెంట సురేష్ బాబు కుమారుడు అడ్వకేట్ తుమ్మలపెంట సాయి శరణ్ జన్మ దినోత్సవం పురస్కరించుకొని పోరుమామిళ్ళ రోడ్‌లో ఉండే సరస్వతీ శిశు మందిరంలో ఉండే విద్యార్థినీ, విద్యార్థులకు విద్యా సామాగ్రిని వారి చేతుల మీదుగా వితరణ చేశారు. అనంతరం విద్యార్థులతో సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుండే ఏకాగ్రతతో కష్టపడి చదివి మంచి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి గురువులు చెప్పిన పాఠ్యాంశాలను శ్రద్ధగా వింటూ విద్యలోనే కాకుండా క్రీడలు, భక్తి బావాలు పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండపల్లి సుభాష్ కుమార్, ముచ్చర్ల అనీల్ కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు తులసి వెంకట శివానంద్, వేణుగోపాల్, హైమావతి, సుజినీ, చంద్రిక, సుగుణ, సుస్మిత, సుబ్బలక్ష్మి, మాధవి, శ్రావణితో పాటు పలువురు పాల్గొన్నారు.

సరస్వతీ శిశు మందిరంలో వరలక్ష్మీ వ్రతం :

సరస్వతీ శిశు మందిరంలో వరలక్ష్మీ వ్రతం కార్యక్రమాన్ని పురస్కరించుకొని శుక్రవారం పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య శ్రీ వరలక్ష్మీ వ్రతం మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వరలక్ష్మీ వ్రతం విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు విద్యతో పాటు దైవభక్తి కూడా కలిగి ఉండాలని పాఠశాల ఉపాధ్యాయులు తులసి వెంకట శివానంద్, వేణుగోపాల్, హైమావతి, సుజినీ, చంద్రిక, సుగుణ, సుస్మిత, సుబ్బలక్ష్మి, మాధవి, శ్రావణి తెలియజేశారు.

ఘనంగా వరలక్ష్మీవ్రతం

ఇంటింటా కొలువుదీరిన వరలక్ష్మీ

చిట్వేలి, ఆగస్టు 5 ప్రభాతవార్త

అత్యంత భక్తిశ్రద్ధలతో మహిళలు సౌభాగ్యం కొరకు వాయినాలు ఇస్తూ అమ్మవారి ప్రతిమను ఇంటిలో ఏర్పాటు చేసి పలురకాల నైవేద్యాలను అమ్మవారి పూజగదిలో పెట్టి ప్రత్యేక అలంకారంలో వరలక్ష్మీని తయారు చేస్తారు. శుక్రవారం వరలక్ష్మీవ్రతం కావడంతో ప్రతి ఇంటా కొలువుదీరిన వరలక్ష్మీ అమ్మవారిని ప్రత్యేక అలంకరాలు నిర్వహించి పలురకాల పుష్పాలు, ఫలాలు సమర్పించి పిండివంటలు, రకరకాలైనటువంటి అమ్మవారి ఎదుట పెట్టి అమ్మవారి స్తోత్రాన్ని పటిస్తూ వరలక్ష్మీవ్రతం చేపట్టి అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. అత్యంత ప్రీతిపాత్రమైన కదంబపుష్పాన్ని అమ్మవారి ఎదుట పెట్టి ఆ పుష్పాలతో పాటు తామర పుష్పాలు ప్రత్యేకంగా వాటితో అమ్మవారిని అలంకరిస్తారు. ఇవన్ని ప్రతి ఇంటా వరలక్ష్మీవ్రతాన్ని అత్యంత వైభవంగా నిర్వహించుకొన్నారు.

పోలీసులకు డ్రిల్ పరీక్షలు

రైల్వేకోడూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని కోడూరు, చిట్వేలి, ఓబులవారిపల్లె మండలాలకు చెందిన పోలీసులకు ప్రతి శుక్రవారం ఎస్‌పి ఆదేశాల మేరకు నిర్వహిసు తన్న డ్రిల్ కార్యక్రమంలో భాగంగా హెచ్‌ఎం హైస్కూల్లో రైల్వేకోడూరు పోలీసులు డ్రిల్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు సిఐ విశ్వనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా పోలీసులు విధులతో పాటు వ్యాయామం కూడ తప్పని సరిగా పాటించాలనే ఉద్దేశ్యంతో ఎస్‌పి ఆదేశాలను తు.చ పాటిస్తున్నామని ఆయన అన్నారు. అనంతరం దాదాపు గంటపాటు జరిగిన ఈ పోలీసు వ్యాయామం పట్ల ప్రజలు కూడ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

సంచార జాతుల అభివృద్ధికి సహకరించాలి

పులివెందుల, ఆగస్టు 5, ప్రభాతవార్త :

సంచార జాతుల వారిని అభివృద్ధి చేసేందుకు అధికారులు సహకరించాలని భారతదేశ సంచార జాతుల అభివృద్ధి సంక్షేమ బోర్డు సభ్యుడు తురక నరసింహ పేర్కొన్నారు. శుక్రవారం పులివెందుల పర్యటనలో భాగంగా మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, ఇతర వైకాపా నాయకులతో కలిసి ఆయన వెంకటప్ప మెమోరియల్ పాఠశాలలో పర్యటించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ అనేక సంచార జాతులు నేటికీ పూర్తిస్థాయిలో అభివృద్ధికి నోచుకోవడం బాధాకరం అన్నారు. వారి అభివృద్ధికి దేశ ప్రధాని గొప్ప సంకల్పంతో ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ హఫీజ్, కౌన్సిలరు కిషోర్, ఇతర వైకాపా నాయకులు పాల్గొన్నారు.

ఎంపీ పదవికి గోరంట్ల మాధవ్ రాజీనామా చేయాలి

పులివెందుల రూరల్, ఆగస్టు 5, ప్రభాతవార్త :

ఎంపీ పదవికి గోరంట్ల మాధవ్ రాజీనామా చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం వేములలో ఆ పార్టీ నాయకులతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. సభ్య సమాజం తలదించుకునేలా ఒక మహిళతో ఎంపీ గోరంట్ల మాధవ్ నగ్నంగా వీడియో కాల్ చేయడం, దానిని ప్రతిపక్షాలపై నెట్టడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకే చెల్లుబాటు అవుతుందన్నారు. వెంటనే ఆయనను వైఎస్ఆర్‌సీపీ నుంచి సస్పెండ్ చేయడమే కాకుండా ఎంపీ పదవికి రాజీనామా చేయించాలన్నారు. మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు రెడ్డి విశ్వేశ్వర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు గంగాధర్‌రెడ్డి, బయపురెడ్డి, వసంతరెడ్డి పాల్గొన్నారు.

10వ తేదీ లోపల రైతులు కేవైసీ చేయించుకోవాలి

అట్లూరు, ఆగష్టు 05 ప్రభాతవార్త :

స్థానిక రైతు భరోసా కేంద్రం నందు శుక్రవారం జరిగిన ఆర్‌బికె స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి నాగేశ్వర్‌రావు, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణయ్య శుక్రవారం రైతులను సమావేశపరిచి ఖరీఫ్‌లో పంటల సాగు గురించి రైతులతో చర్చించారు. వరి సాగులో తీసుకోవలసిన మెలకువల గురించి రైతులకు వివరించారు. అలాగే ప్రతి రైతు కూడా పిఎం కిసాన్ పథకం ద్వారా లబ్ది పొందుటకు ఈ నెల 10వ తేదీ లోపల ఇ-కేవైసీ చేయించుకోవాలని, రైతులకు కావలసిన డ్రిప్ పరికరాలు మొదలగునవి, టార్పలిన్ పట్టలు త్వరగా రైతులకు అందేలా చూస్తామని, రైతులకు కావలసిన రైతులు ఆర్‌బికె నందు ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధంగా వ్యవసాయ సిబ్బంది సిద్ధంగా ఉన్నారన్నారు.

ఎస్ఆర్ఎన్‌బి కళాశాలలో జాబ్ మేళా

బద్వేలు, ఆగష్టు 05 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని, నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులు హాజరై జాబ్ మేళాకు 12 కంపెనీలు రిజిష్టర్డ్ చేసుకొని ఇంటర్వ్యూలలో 350 మందికి పైగా పాల్గొని, అందులో 69 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు, మరో 58 మంది షార్ట్ లిస్ట్‌లో భాగంగా రెండవ రౌండ్ ఎంపికకు సిద్ధంగా ఉన్నట్లు ఏపిఎస్ఎస్‌డిసి ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, సగర కార్పోరేషన్ ఛైర్మెన్ గానుగపెంట రమణమ్మ, బంగారు శీనయ్య, కళాశాల పరిపాలన అధికారి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి వెంకట సాయికృష్ణ పాల్గొని మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి నిరుద్యోగ యువత కోసం ప్రతి కుటుంబంలో చదువుకున్న వారికి ఉద్యోగం కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా ద్వారా కృషి చేస్తున్నారని, అభ్యర్థులు మరింత స్కిల్స్ పెంచుకుంటే భవిష్యత్తులో మరిన్ని ఉద్యోగాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పుత్తా శ్రీరాములు, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఏపిఎస్ఎస్‌డిసి జిల్లా అధికారి దాసరి నాగార్జున, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శ్రీనివాసులు, స్థానిక కో ఆర్డినేటర్లు మోహన్, మహాలక్ష్మి, సుహాసిని, కళాశాల అధ్యాపక బృంధం పాల్గొన్నారు.

పెంచిన నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలి

బద్వేలు రూరల్, ఆగష్టు 05 ప్రభాతవార్త :

పెంచిన ధరలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ కేంద్రంలో దేశ వ్యాప్తంగా అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశ వ్యాప్త నిరసనలో భాగంగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో స్థానిక రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా కార్యదర్శి డా॥ అన్వర్ పాల్గొని, వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకూ దేశంలో అస్తవ్యస్థ పరిపాలన సాగిస్తుందని, కేవలం కొన్ని కార్పోరేట్ శక్తులను బ్రతికిస్తూ పేద ప్రజల జీవితాలను దిగజార్చే స్థితికి తీసుకువచ్చిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడిగి శ్రీను, మహీర్, షమీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అరటి పంటలో తెగులు నివారణకు అవగాహన

కాశినాయన, ఆగస్టు 5ప్రభాతవార్త:

వరికుంట్ల గ్రామ రైతు బరోసా కేంద్రంలో శుక్రవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అరటి పంటలో సిగటోక ఆకుమచ్చ తెగులు నివారణకు తీసుకోవలసిన సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఉద్యానాధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జి-9 లాంటి అరటి టీకాలు సిగటోక ఆకుమచ్చ తెగులుకి చాలా సున్నితమైనదని, గ్రాండ్‌నైన్ అరటి రకం సిగతోక ఆకుమచ్చ తెగులును తట్టుకోలేదన్నారు. టిష్యూ కల్చర్ అరటి మొక్కలకు మొత్తం పంటకాలంలో 435 గ్రాములు యూరియా, 345 గ్రామాలు పొటాష్‌ను ఒక మొక్కకు చొప్పున బరువు నేలలో పన్నెండు విడతలుగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకులు ఎస్. బర్కత్, ఎంఐఎవో మహేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

దిక్కులేనివారికి మానవత్వమే దిక్కు

చిట్వేలి ఎస్ఐ వెంకటేశ్వర్లు

చిట్వేలి, ఆగస్టు 5 ప్రభాతవార్త

నిరుపేద యాచకుడు ఉండను నీడలేక పట్టెడు మెతుకుల కోసం కడుపు పట్టుకొని ఎవరు అన్నం పెడతారా ఎదురు చూసేవారికి మేము న్నామని మానవత్వం మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ద్వారా 10 మందికి కడుపు నింపడం మహాపుణ్యకార్యమని చిట్వేలి ఎస్ఐ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం చిట్వేలి ప్రధాన కార్యాలయం వద్ద మానవతా స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో కొత్తబస్టాండుకు చెందిన పోలిన ఈశ్వరయ్యనాయుడు కుమారుడు ద్వారకానందనాయుడు వర్ధంతి సందర్భంగా యాచకులకు, నిరుపేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. ఎస్ఐ మాట్లాడుతూ మానవత్వానికి మారుపేరు మానవతా స్వచ్ఛంద సంస్థ అన్నారు.కార్యక్రమంలో చౌడవరం సురేంద్రరెడ్డి, మునిరావు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా ఆజాదికా అమృత్ మహోత్సవ్

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 5ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణంలోని కృష్ణ శారద కళాశాలలో ఛైర్మెన్ పోతిరెడ్డి నాగార్జున ఆధ్వర్యంలో ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జునరెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా దేశ ప్రజలంతా ఆగస్టు 2 నుంచి 15 వరకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.మన భారత దేశంలో ప్రజలు స్వచ్ఛంగా బతుకుతున్నారంటే కారణం ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు చేసిన కృషి అని కొనియాడారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్న అన్నదానం గొప్పది: మండిపల్లి

రాయచోటి, ఆగస్టు 5ప్రభాతవార్త:

అన్ని దానాల కన్న అన్నదానం మిన్న అని రాయచోటి తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి పట్టణం కొత్తపేటలోని శివరామాలయం వీధిలో వెలసిన శివ రామాలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీవ్రతం సందర్భంగా సెంట్రింగ్ వీరయ్య ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావం అలవర్చుకోవాలన్నారు. సమాజానికి ఉపయోగపడే అన్నదానం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందించదగిన విషయమని పేర్కొన్నారు.సనాతన ధర్మాన్ని, మానవత విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. యువకులు మంచి మార్గంలో నడవాలని సూచించారు. అనంతరం ఆలయ పూజారులు ఘనస్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ కాలువల నిర్మాణాలు ఎక్కడ?

బద్వేలు అర్బన్, ఆగష్టు 05 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలో రూ.130 కోట్ల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులలో సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నారే గానీ డ్రైనేజీ కాలువల నిర్మాణాలు మరిచిపోయారని 21, 22వ వార్డు టీడీపీ ఇన్‌ఛార్జ్ మాచుపల్లి వెంకట కృష్ణారెడ్డి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు జహంగీర్ బాషా ప్రశ్నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో సీసీ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి కానీ డ్రైనేజీ నిర్మాణం చేపట్టిన దాఖలాలు లేవని, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టిన తరువాతే సిమెంట్ రోడ్లు వేయాలని, అందుకు విరుద్ధంగా సదరు కాంట్రాక్టర్లు సీసీ రోడ్లు మాత్రమే వేస్తున్నారని, మరి డ్రైనేజీ కాలువల నిర్మాణాలు ఎప్పుడు చేపడుతారని వారు ప్రశ్నించారు. మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టాలంటే సిమెంట్ రోడ్డు దెబ్బతినవా, ఈ విషయం మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు తెలియదా అని సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా సదరు మున్సిపల్ అధికారులు డ్రైనేజీ కాలువల నిర్మాణాలు ముందు చేపట్టి, ఆ తరువాతే సీసీ రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ అధికార ప్రతినిధి మనోజ్, టీడీపీ సీనియర్ నాయకులు సమ్మెట ఐజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపై అనర్హత వేటు వేయాలి

వేంపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త :

ఎంపీ గోరంట్ల మాధవ్ చేసిన పనికి రెండు తెలుగు రాష్ట్రాల్లోని ఎంపీలు సిగ్గుతో తల వంచాల్సి వస్తోందని, ఆయనపై తక్షణమే అనర్హత వేటు వేయాలని టీడీపీ సీనియర్ నాయకుడు మహమ్మద్ షబ్బీర్, మండల కన్వీనరు రామమునిరెడ్డిలు ధ్వజమెత్తారు. శుక్రవారం వేంపల్లెలోని మిషన్ విశ్వనాథరెడ్డి వీధిలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డిలతో కలిసి ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలపై దౌర్జన్యాలు, లైంగిక వేధింపులు ఎక్కువయ్యాయని విమర్శించారు. మహిళల వేధింపుల్లో ఏపీ 2వ స్థానంలో ఉందని, మహిళలకు రక్షణ కరవైందన్నారు. ఇటువంటి వారిపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆర్.వి.రమణ, మైనార్టి కన్వీనరు తెలంగాణ వలి, బీసీ కన్వీనరు మల్లికార్జున, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రవి, నాయకులు మహమ్మద్ యాసిన్, ఐటీడీపీ ఇన్‌ఛార్జి గోటూరు నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర పరువు తీసిన ఎంపీ గోరంట్ల మాధవ్ : తులసిరెడ్డి

వైఎస్ఆర్‌సీపీకి చెందిన ఎంపీ గోరంట్ల మాధవ్ రాష్ట్ర పరువు తీశారని ఏపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గోరంట్ల మాధవ్ నగ్నప్రదర్శన, వికృత చేష్టలు, అసభ్యకరంగా, ఆశ్లీలంగా, సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. జగన్ పార్టీ పేరును దిగంబర పార్టీ లేదా కామాంధుల పార్టీ లేదా రాసలీలల పార్టీగా మారిస్తే బాగుంటుందన్నారు. ఇంత జరిగినా ఎంపీ మాధవ్‌పై చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు.

ధరల పెరుగుదలకు నిరసనగా కాంగ్రెస్ దీక్ష

వేంపల్లె, ఆగస్టు 5, ప్రభాతవార్త :

ధరల పెరుగుదలకు, నిరుద్యోగ సమస్య పెరుగుదలకు వ్యతిరేకంగా ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు వేంపల్లెలో కాంగ్రెస్ నాయకులు నల్లజెండాలు చేతపట్టి, నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏపీసీసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్. తులసిరెడ్డి మాట్లాడుతూ ధరలు, నిరుద్యోగం పెంచడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొందూ.. దొందే అన్నారు. మోదీ ప్రభుత్వానిది మండ్రగబ్బ పాత్ర అని, జగన్ ప్రభుత్వానిది తేలుకొండి పాత్ర అన్నారు. పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా కంటే మన రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ ధరలు ఎక్కువగా ఉండటం శోచనీయం అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ధరలు తగ్గించాలని, ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని తులసిరె డ్డి డిమాండ్ చేశారు.

రాజంపేటలో ఘనంగా వరలక్ష్మీవ్రతం వేడుకలు

భక్తిశ్రద్ధలతో మహిళల ప్రతాక్షరణ

రాజంపేట అర్బన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

సిరులొలికించే వరలక్ష్మీమాత వేడుకలు శుక్రవారం రాజంపేట పట్టణంలో ఘనంగా జరిగాయి. స్థానిక అమ్మవారిశాలలో సామూహిక వరలక్ష్మీవ్రతంలో మహిళలు పెద్దఎత్తున పాల్గొని వ్రతం ఆచరించారు. అలాగే చౌడేశ్వరి ఆలయం, సాధుకామాక్షమ్మ ఆలయం, మన్నూరు ఉదయగిరి ఎల్లమ్మ ఆలయం, ఆకేపాడులోని మహాలక్ష్మీ ఆలయంలో వరలక్ష్మీవ్రతం సందర్భంగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. రాజంపేట అమ్మవారిశాలలో అమ్మవారికి బంగారు చీరను అలంకరించారు. రాత్రి వరలక్ష్మీ అమ్మవారు వెండి రథంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రసాద వితరణ జరిగింది.

కంటివైద్య శిబిరానికి విశేష స్పందన

సుండుపల్లి, ఆగస్టు 5ప్రభాతవార్త:

ఆకేపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నిరుపేదలకు కంటిచూపు అందించడమే తమ లక్ష్యమని కడప జిల్లా జడ్పీ ఛైర్మెన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతి హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ స్వరూప రాణి సహకారంతో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని వారు వివరించారు. ఇంతటి మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని వారు తెలిపారు. అనంతరం పేదలకు సేవ చేయడమే లక్ష్యంగా రాజకీయాల్లో ఉన్నామని ఆయన ప్రజాసేవే ఆకేపాటి ట్రస్ట్ లక్ష్యమని తెలిపారు. ఇందులో భాగంగా 147 మందికి కంటి వైద్య చికిత్సలు నిర్వహించగా వారిలో 37 మందికి కంటి ఆపరేషన్ కొరకు భారతి హాస్పిటల్‌కు రెఫర్ చేయడం జరిగిందని వైద్యులు వివరించారు. వీరికి ఉచిత ఆపరేషన్‌తో పాటు తిరిగి వారి స్వగ్రామాలకు చేరేందుకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మున్సిపల్ ఛైర్మెన్ శ్రీనివాసరెడ్డి, సుండుపల్లి రోటరీ క్లబ్ సభ్యులు, మండల వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరభద్రాలయంలో ప్రారంభమైన వరలక్ష్మీ వ్రతం

రాయచోటి రూరల్, ఆగస్టు 5ప్రభాతవార్త: